వార్షిక లక్ష్యాలను సాధించాలి

- సింగరేణి సీఎండీ బలరాం
- ఆర్జీ-1, 2 ఏరియాల్లో పర్యటన
- గనుల్లోకి వెళ్లి బొగ్గు ఉత్పత్తి పరిశీలన

అధికారులతో సింగరేణి సీఎండీ బలరాం నాయక్

గోదావరిఖని/ యైటింక్లయిన్‌కాలనీ జనవరి 13: సింగరేణి నిర్దేశించిన వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సీఎండీ బలరాం కార్మికులు, ఉద్యోగులకు సూచించారు. శనివారం ఆర్జీ-1, ఆర్జీ-2 ఏరియాల్లో పర్యటించారు. ఓసీపీ-3 ప్రాజెక్టు పని స్థలాలను, సీహెచ్‌పీ బొగ్గు రవాణాను పరిశీలించి పలు సూచనలు చేశారు. బంగ్లాస్ ఏరియాకు వచ్చిన ఆయనకు జీఎం చింతల శ్రీనివాస్ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం జీడీకే-2వ గని లోకి వెళ్లి అక్కడ బొగ్గు ఉత్పత్తి, రక్షణ చర్యల గురించి చర్చించారు. ఉదయం షిఫ్టు కార్మికులతో మాట్లాడి వారితో కలిసి క్యాంటీన్‌లో అల్పాహారం చేశారు. బొగ్గు ఉత్పత్తికి అనుగుణంగా పని స్థలాలల పెంపు, బొగ్గు రవాణ వేగవంతం పెంపు, నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి, యంత్రాల పని గంటల పెంపు, రక్షణ సూత్రాల అమలు తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పని స్థలాల్లోకి వెళ్లి షావల్ యంత్రం ద్వారా బొగ్గు లోడింగ్ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. బొగ్గు ఉత్పత్తికి అనుగుణంగా ఓవర్ బర్డెన్ తొలగింపు వేగవంతం చేయాల్సిన అవసరం ముందని సూచించారు. పని స్థలాల్లో రక్షణపై నిర్లక్ష్యం వీడాలని తెలిపారు. కార్మికులు కలిసికట్టుగా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలని సూచించారు. కార్మికులకు శాశ్వత తాగునీరు అందించడం కోసం త్వరలో రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో ఆర్జీ-1,2,3, ఏఎల్‌పీ, శ్రీరాంపూర్ ఏరియాల జీఎంలతో ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను తెలుసుకొని తగు సూచనలు చేశారు. వారి వెంట జీఎం పర్సనల్ హనుమంతరావు, ఆర్జీ-2,3,ఏపీఏ, శ్రీరాంపూర్ జీఎంలు సూర్యనారాయణ, సుధాకర్ రావు, వెంకటేశ్వర్లు, సంజీవరెడ్డి, ఆర్జీ-2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ, సేఫ్టీ జీఎం ఎస్. సాంబయ్య, ప్రాజెక్టు అధికారి మధుసూదన్, ఇంజనీర్ నర్సింహరావు, మేనేజర్ రమేశ్, సర్వే అధికారి నర్సింగరావు, సెక్యూరిటీ అధికారులు వీరారెడ్డి, వెంకటమోహన్ ఉన్నారు.

సీఎండీని కలిసిన ఎమ్మెల్యే, నాయకులు

సీఎండీ బలరాంను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మర్యాద పూర్వకంగా కలిశారు. బాధ్యతలు చేపట్టాక మొదటిసారిగా రామగుండంకు వచ్చిన సీఎండీకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణిలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. రామగుండం కార్మిక నేతలు సీఎండీని గజమాలతో సన్మానించారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌తో కలిసి కాంగ్రెస్ కార్మిక విభాగం కన్వీనర్ పెంచాల తిరుపతి, రామగుండం-1 కన్వీనర్ జనగాం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి గజమాలతో సన్మానించి కార్మికుల సంక్షేమం, ఇతర సమస్యలపై ఆయన దృష్టికి తీసుకెళ్లారు ఏఐటీయూసీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కవ్వంపల్లి స్వామి పాల్గొన్నారు. పలు కార్మిక సంఘాల నాయకులు సీఎండీకి సమస్యలు విన్నవించారు. కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను గుర్తించి హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎంఏ గౌస్, శనిగల శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. రామగుండంలో సింగరేణి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, డిజిటల్ లైబ్రరీతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ నాయకులు మార్కపురి సూర్య కోరారు.

కళాశాలలు ఏర్పాటు చేయాలని వినతి

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 13: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని విద్యార్థులకు ఉన్నత విద్యనందించేందుకు సింగరేణి సీబీఈఎస్ పాఠశాల, మైనింగ్ డిప్లొమా, ఇంజినీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేయాలని సింగరేణి సీఎండీ బలరాం నాయక్‌కు ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు. సింగరేణికి సంబంధించిన ఖాళీ పాఠశాలల భవనాలు ఉన్నాయని, వాటిని వినియోగించాలన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేణుకుంట్ల ప్రతీం, సహాయకార్యదర్శి మొలుగురి నితీలేశ్, ఎల్కలపల్లి సురేశ్ ఉన్నారు.

నిధులు ఇవ్వండి

కోల్‌సిటీ,జనవరి 13: జీడీకే-5 ఓపెన్‌కాస్టు గని ప్రభావిత ప్రాంతమైన 11వ డివిజన్ అభివృద్ధికి సంస్థ నుంచి నిధులు కేటాయించాలని కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాశ్ సింగరేణి సీఎండీ బలరాం నాయక్‌కు విజ్ఞప్తి చేశారు. తమ డివిజన్‌కు సీఎస్ఆర్ నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.

అధికారులు అభివృద్ధిపై దృష్టిపెట్టాలి

- పురోగతిలో ఉన్న పనులు పూర్తిచేయాలి
- పక్కాగా ఆరు గ్యారెంటీల అమలు
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- రామగిరి మండలంలో పర్యటన

మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్ బాబు

హాజరైన అధికారులు

మంథని/రామగిరి, జనవరి 13: అధికారులు అభివృద్ధిపై పెట్టాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు. పీఆర్, ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ల పరిధిలోని పెండింగ్ పనులను పూర్తిచేయాలన్నారు. శనివారం మంథనిలోని క్యాంపు ఆఫీసులో కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్, అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ, సీపీ రెమారాజేశ్వరితో కలిసి అభివృద్ధి పనులపై సమీక్షించారు. రామగిరి మండలంలో పర్యటించారు. రూ.23లక్షలతో నిర్మించిన కల్వచర్ల పంచాయతీ కార్యాలయం, కల్వచర్లలో రూ.20లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానను ప్రారంభించారు. సమీక్ష సందర్భంగా కలెక్టర్ మంత్రికి అభివృద్ధి లక్ష్యాలు, సాధించిన ప్రగతిని వివరించారు. ప్రజాపాలనలో స్వీకరించిన 2,40,225 దరఖాస్తులను ఆన్‌లైన్ చేశామని తెలిపారు. మహిళలకు ఫ్రీబస్ జర్నీని విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారులు ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పవద్దని, సమస్యలు వెంటవెంటనే పరిష్కరించాలని సూచించారు. త్వరలో సిటిజన్ చార్ట్ తీసుకువస్తామన్నారు. మంథని డిపో పరిధిలో 2,12,773 మంది, గోదావరిఖని డిపో పరిధిలో 5,67,909 మహిళలు జీరో టికెట్‌తో ప్రయాణం సాగించారని చెప్పారు. సమ్మక్క జాతరకు అవసరమున్న అదనపు బస్సుల వివరాలు అందించాలని సూచించారు. ఆరోగ్యశ్రీలో రూ.10లక్షల సదుపాయాన్ని జిల్లాలో 1081 మంది వినియోగించుకున్నారని తెలిపారు. మంథని, పెద్దపల్లి, గోదావరిఖని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలకు సంబంధించి యంత్రాంగం పనితీరుపై నివేదించాలని ఆదనపు కలెక్టర్ అరుణశ్రీని ఆయన ఆదేశించారు. మన ఊరు మన బడి పనులపై నివేదిక రూపొందించాలన్నారు. కల్వచర్ల ప్రధాన రహదారి కమాన్ నుంచి లంక కేసారం వరకు రోడ్డుకు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని చెప్పారు. జడ్పీ సీఈవో శ్రీనివాస్, డీఆర్‌డీవో శ్రీధర్, డీఈవో మాధవి, డీఏవో ఆదిరెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ కే.ప్రమోద్‌కుమార్, ప్రభుత్వ దవాఖాన మెడికల్ సూపరింటెండెంట్ రమాకాంత్, డీపీవో చంద్రమౌళి, డీఎస్‌వోఏ ప్రేమ్‌కుమార్, డీఎం సివిల్ సప్లై శ్రీకాంత్‌రెడ్డి, ఆర్డీవో హనుమానాయక్, ఏవో రవీందర్, మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జునస్వామి పాల్గొన్నారు.

ఐటీ మంత్రిని కలిసిన జీఎం

యైటింక్లయిన్ కాలనీ జనవరి 13: రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఆర్జీ-2 ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిసారు. శనివారం మంథనిలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిసి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్జీ-2 విస్తరణ, బొగ్గు ఉత్పత్తికి సహకరించాలని కోరారు. ఆయన వెంట డీజీఎం(ప) జీ. రాజేంద్రప్రసాద్, జూనియర్ ఇన్స్‌పెక్టర్ పీ. యాదగిరిలు ఉన్నారు.

సంక్రాంతికి సర్వం సిద్ధం

సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకొనేందుకు పల్లెవాసులు సిద్ధమయ్యారు. ఇప్పటికే ఇంటింటా పిండివంటలు గుమగుమలాడుతున్నాయి. ఈ పండుగకు పశువులను అలంకరించి పూజించడం అనావాయితీ. ఈ నేపథ్యంలో శనివారం నాంసానిపల్లి చెరువులో రైతులు ఎడ్లను శుభ్రం చేస్తూ 'నమస్తే' కెమెరాకు చిక్కారు.

ఓదెల, జనవరి 13

పీహెచ్‌సీకి తాళం..ఇబ్బందుల్లో జనం

పీహెచ్‌సీ గేటుకు వేసిన తాళం

ఓదెల, జనవరి 13: మండలంలోని కొలనూర్ ఆరోగ్యకేంద్రానికి శనివారం తాళంపడ్డది. వైద్యసిబ్బంది సెంటర్‌కు తాళం వేసి వెళ్లిపోయారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. గ్రామానికి వీర్ల సదయ్య దవాఖానకు వెళ్లి రెండుగంటల పాటు నిరీక్షించి తిరిగివచ్చాడు. ఈ విషయమై డాక్టర్ సంజనేశ్‌ను వివరణ కోరగా రెండో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకే వర్కింగ్ హవర్స్‌అని పేర్కొన్నారు. అత్యసేవలు మాత్రమే అందిస్తామని చెప్పారు.

దర్జాగా పుట్‌పాత్ కబ్జా

'ఖని' బల్దియా ఆఫీసు నుంచి వన్‌టౌన్ ఠాణా వరకు వెలుస్తున్న దుకాణాలు

నడకదారులకు ఉపయోగపడాల్సిన పుట్‌పాత్‌ను కొందరు వ్యాపారులు దర్జాగా కబ్జా చేస్తున్నారు. 'ఖని' బల్దియా ఆఫీసు నుంచి వన్‌టౌన్ ఠాణా వరకు రెండేండ్ల కిందట నిర్మించిన నడకదారిని రాత్రికిరాత్రే ఆక్రమించుకుంటున్నారు. వందలాదిగా బైక్ రిపేర్, జిరాక్స్ సెంటర్లు, కర్రీ, బిర్యాని పాయింట్లు వెలువడంతో నడుచుకుంటూ వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ ఈ నెల 8న బల్దియా ఆఫీసులో నిర్వహించిన సమీక్షలో రోడ్లు, పుట్‌పాత్‌ల ఆక్రమణదారులపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. అయినా బల్దియా అధికారులు పట్టించుకోవడంలేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా స్పందించి తక్షణ చర్యలకు ఉపక్రమించాలని డిమాండ్ చేస్తున్నారు.

- కోల్‌సిటీ, జనవరి 13

లయన్ మెల్విన్ జయంతి

కోల్‌సిటీ, జనవరి 13: లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్ జయంతిని శనివారం నిర్వహించారు. ఈమేరకు గోదావరిఖనిలో గల లయన్స్ క్లబ్ భవన్ ఆవరణలో గల మెల్విన్ జోన్ విగ్రహానికి శనివారం క్లబ్ ప్రతినిధులు పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రపంచ వ్యాప్తంగా సామాజిక సేవలో లయన్స్‌క్లబ్ ముందంజలో ఉండడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, కార్యదర్శి కళావతి, కోశాధికారి మనీషా అగర్వాల్, రామస్వామి, తిలక్‌చక్రవర్తి, గంగాధర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు

వైభవంగా గోదాదేవీ కల్యాణం

సుల్తానాబాద్‌రూరల్,జనవరి 13: గర్రెపల్లి వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం పూజారులు శ్రీరంగం శ్రీనివాసాచార్యులు, ప్రసాదాచార్యులు, బండవరం శ్రీనివాసా చార్యులు వైభవంగా గోదా రంగనాయకుల కల్యాణం జరిపించారు. భక్తులు తరలివచ్చి తిలకించి పులకించిపోయారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరగోని సుజాత, ఎంపీటీసీ పులి అనూష, నాయకులు పులి వెంకటేశం, దేవరాజు నందకిషోర్, ఆత్మకూరి అంజయ్య, బొల్లం లక్ష్మణ్, భక్తులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

ఎన్టీపీసీలో క్రికెట్ టోర్నమెంట్

జ్యోతినగర్, జనవరి 13: ఎన్టీపీసీ జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడా మైదానంలో శనివారం తెలంగాణ రూరల్ గేమ్స్ ఫెడరేషన్ టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ జరిగింది. ఈ పోటీలకు ఏడు జిల్లాల నుంచి 18 జట్లు పోటీలో పాల్గొన్నాయి. జూనియర్, సీనియర్ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో ప్రథమ స్థానంలో పెద్దపల్లి జట్టు గెలుపొందగా, సిద్దిపేట జట్టు రన్నర్‌గా నిలిచింది. అనంతరం సాయంత్రం ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హాజరై విజేత జట్లకు బహుమతులు అందజేసి మాట్లాడారు. ఇక్కడ తెలంగాణ రూరల్ గేమ్స్ ఫెడరేషన్ టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ రాష్ట్ర అధ్యక్షుడు కైలాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు నాగర్జున, కార్యదర్శి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి సంతోశ్, పెద్దపల్లి జిల్లా క్యాదర్శి ప్రేమ్‌కుమార్, కో ఆర్డినేటర్ వినోద్ ఉన్నారు.

పెగడపల్లిలో ముగ్గుల పోటీలు

కాల్వశ్రీరాంపూర్ : బహుమతులు అందజేస్తున్న నాయకులు

కాల్వశ్రీరాంపూర్, జనవరి13: మండలంలోని పెగడపల్లిలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చి తీరొక్క ముగ్గులు వేశారు. పోటీల్లో గెలుపొందిన కాగితపు సువర్ణ, దూలం రమాదేవి, కోటగిరి శ్రీఅక్షరకు సర్పంచ్ అరెల్లి సుజాత రమేశ్ ప్రథమ, ద్వితీయ, తృతీయ, 32 మందికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఎంపీటీసీ సుముఖం నిర్మలా మల్లారెడ్డి, ఉప సర్పంచ్ జంగ సుఖేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు మియాపురం సతీశ్, దూలం రాజు, వీరగోని భవాని, ఒజ్జ రాజేశం, బొలవేన శ్రీనివాస్, గోపగాని చిత్ర శ్రీకాంత్, బూర్ల సంధ్యా తిరుపతి పాల్గొన్నారు.

ట్రస్ట్ ఆధ్వర్యంలో

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 13: సంక్రాంతి పండుగను పురస్కరించుకోని శనివారం గౌతమినగర్ రూలర్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ నిర్వాహకురాలు సోమారపు లావణ్య అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక శిక్షణ కేంద్రలో మహిళలకు ముగ్గుల పోటీలు జరిగాయి. జై శ్రీరామ్ పేరుతో వేసిన ముగ్గు ఆకట్టుకుంది. అనంతరం విజేత మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఇక్కడ ట్రస్ట్ శిక్షకురాలు శిరీష ఉన్నారు.

పండక్కి ఊరెళ్తున్నారా..జాగ్రత్త

'సంక్రాంతి పండుగకు ఊరెళ్తున్నారా..జాగ్రత..' అంటూ ధర్మారం పోలీసులు వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. ఎస్ఐ టీ సత్యనారాయణ సూచనల మేరకు శనివారం ఆటోకు మైక్ బిగించి, ఫ్లెక్సీలను కట్టి అప్రమత్తం చేస్తున్నారు. బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులను బ్యాంకులోగాని, పక్కింటివారివద్ద గానీ నమ్మకస్తుల వద్ద ఉంచివెళ్లాలని సూచిస్తున్నారు.

- ధర్మారం, జనవరి 13

ఎమ్మార్పీఎస్ కార్యవర్గం

ధర్మారం,జనవరి13: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల కమిటీని జిల్లా అధ్యక్షుడు బెజ్జెంకి అనిల్ శనివారం ప్రకటించారు. మండలాధ్యక్షుడిగా మద్దునాల మల్లేశం, మండల ప్రతినిధిగా శాతరాజుల సుమన్, ప్రధాన కార్యదర్శిగా గాజుల పవన్ కల్యాణ్, ఉపాధ్యక్షులుగా బొల్లి ప్రశాంత్, బొల్లి శశిధర్, గంగారపు తిరుపతి నియమించినట్లు ఆయన తెలిపారు. నియామక పత్రాలను అందజేశారు. నాయకులు కాంపల్లి చంద్ర శేఖర్, మోకెనపల్లి సతీశ్, గజ్జెల రాజేశ్,మద్దునాల రమేశ్, దండుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

టార్గెట్‌బాల్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థులు

సుల్తానాబాద్, జనవరి 13: జాతీయ స్థాయి అండర్-19 టార్గెట్‌బాల్ పోటీలకు సుల్తానాబాద్ అల్ఫోర్స్ స్కూల్‌కు చెందిన వశిష్ట, సాత్విక్, కార్తికేయ ఎంపికయ్యారు. వీరిని విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి శనివారం స్కూల్ ఆవరణలో పూలబొకెలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా నర్సంపేటలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ముగ్గురు విద్యార్థులు సత్తా చాటారని తెలిపారు. ఆదివారం నుంచి మంగళవారం వరకు సిద్దిపేటలో జరుగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. తమ విద్యాసంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మెరుగైన బోధన అందించడంతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వీ నరేందర్‌రెడ్డి

పౌరహక్కుల పరిరక్షణకు కృషి

పెద్దపల్లి టౌన్, జనవరి13: ప్రజల ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణకు పౌరహక్కుల సంఘం కృషి చేస్తుందని సంఘ రాష్ట్ర కార్యదర్శి మాదన కుమారస్వామి అన్నారు. సంఘం యాభై ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మార్చి 9, 10, 20, 24 తేదీల్లో వేడుకలు నిర్వహిస్తామన్నారు. శనివారం పెద్దపల్లిలోని అమరవీరుల స్థూపం వద్ద ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించారు. ఇక్కడ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీపతి రాజగోపాల్, నార వినోద్, బండారి రాజలింగు, రెడ్డిరాజుల రాజయ్య, బొంకూరి లక్ష్మణ్, యాదవనేని పర్వాతాలు, బాలసాని రాజయ్య, గుమ్మడి కొమురయ్య, ముడిమడుగుల మల్లయ్య, ఎరుకల రాజయ్య, కారెంగుల సరేందర్, పులిపాక రవీందర్ పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

పాలకుర్తి, జనవరి13: పాలకుర్తి మండలం ఈసాలతక్కళపల్లి గ్రామంలో ఉమ్మడిరామగుండం మాజీ జడ్పీటీసీ స్వర్గీయ పొన్నం రామలింగౌడ్ స్మారక వాలీబాల్ పోటీలను కుటుంబసభ్యులు శనివారం ప్రారంభించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి సుమా రు 26 జట్లు పోటీల్లో పాల్గొననున్నాయి. రెండు రోజుల పాటు పోటీలు జరుగనున్నాయి. రామలింగౌడ్ భార్య విజయ, కుమారులు పొన్నం సంతోష్, పొన్నంసతీష్, కూతురు సరితతో పాటు, సర్పంచ్ ముక్కెరరాజకుమారి, కుటుంబసభ్యులు, గ్రామస్తులు, వాలీబాల్‌క్రీడాకారులు పాల్గొన్నారు

ఊళ్లకు వెళ్లేవారు జాగ్రత్తలు తీసుకోవాలి

పెద్దపల్లి టౌన్, జనవరి 13: సంక్రాంతికి ఊర్లకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పెద్దపల్లి ఎస్ఐ-2 మల్లేశ్ సూచించారు. చోరీలు జరిగే అవకాశం ఉన్నందునా పక్కంటి వారికి గానీ, పోలీసులకు గానీ సమాచారం ఇవ్వాలని సూచిం చారు. శనివారం విలేకరులతో మాట్లాడారు. ఇండ్లల్లో విలువైన వస్తువులు, ఆభరణాలు, డబ్బు ఉంచవద్దని, బ్యాంకుల్లో దాచుకోవాలని సూచించారు.

క్రీడాకారులకు టీషర్టుల పంపిణీ

జూలపల్లి, జనవరి 13: జూలపల్లికి చెందిన వాలీబాల్ క్రీడాకారులకు కరీంనగర్‌లోని 'ఫ్లైమ్' కిడ్నీ సెంటర్ నిర్వాహకులు శనివారం టీ షర్టులు అందజేశారు. ఇక్కడ వైద్యులు చాందిని, కృష్ణచైతన్య, వాలీబాల్ జాతీయ క్రీడాకారులు ఖాజామియా, కోడూరి రాజశేఖర్, దొడ్ల నరేశ్, జగన్నాథ సాగర్, కేతన్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★Residential Plot 2250 Sq. yards for Sale in Prime Residential Area at Near SRR College, Jagityal Road, Karimnagar Town. Ph: 9703544199.
NT-319319

OWN BUSINESS OFFER

★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మనెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580-All

బిల్డింగ్ అమ్మబడును

★కరీంనగర్‌లోని కొత్త యాస్వాడ హరిహర రోడ్ నెంబర్.2 గ్రౌండ్ ఫ్లోర్ ఓపెన్ ఫస్ట్ ఫ్లోర్ 2BHK ఉత్తరం ఫేసింగ్. 30 ఫీట్ రోడ్డు. గల బిల్డింగ్ అమ్మబడును. సంప్ర॥ సెల్: 9848034203.
NTK-317328

డాక్యుమెంట్ పోయినది

★తొగరు దేవయ్య S/o భూమయ్య, H.No. 4-79, 2-1-2024 రోజున దమ్మన్నపేట నుండి మేడిపల్లికి బైక్‌పై వెళ్లుతుండగా నాయొక్క భూమి డాక్యుమెంట్ నెం. 3434/2009 గలది పోయినది. దొరికిన వారు సంప్ర॥ 99592 89675.
NTK-316879

NAME CHANGE

★VASAM MUKTHAVALI , W/O. VASAM PRAVEEN , H.No. 6-8-44/1, Subhashnagar, Sircilla Town Rajanna Sircilla Dist T.S. my surname as changed VADDEPALLY MUKTHAVALI W/O VASAM PRAVEEN.
NTK-317627

CHANGE OF NAME

★I, YENUGANTI SHUDHESHNA, D/o. Yenuganti Baburam, R/o. 4-1-460, Adarsha Nagar, Korutla Dist., Jagtiyal, TS. Changed My Name as YENUGANTI SUDHESHNA, D/o. Yenuganti Baburam.
NT-319335

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194